నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం ఆగస్టు 09, 2024 www.navatelangana.com

ఇంటింటికి సర్వే తప్పనిసరి



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్

- జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్

నవతెలంగాణ-లింగంపేట్

ఇంటింటికి జ్వరం సర్వే తప్పనిసరిగా నిర్వహించాలని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరం సర్వేపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో డెంగ్యూ ఇతర సర్వే తప్పకుండా నిర్వహించాలన్నారు. జ్వరం పీడితులు ఉంటే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎస్సిఓ చలపతి, సూపర్వైజర్ ఫరీదాబేగం, వైద్య సిబ్బంది యాదగిరి, చంద్రకళ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో చెలరేగిన కుక్కలు





కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు, మహిళ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఓ వార్డులో శునకాలు స్వైరవిహారం చేస్తూ కాలనీవాసులపై దాడి చేశాయి. దాంతో ఓ వృద్ధురాలు, మహిళ, ఓ బాలుడు కుక్క కాటుకు గురయ్యారు. కుక్కల భయంతో కాలనీ వాసులు ఇంటిబయటకు రావడానికే జంకుతున్నారు. వీధి కుక్కలను నియంత్రించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనీ వాసులు వాపోయారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్‌హాల్‌లో గురువారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయాశాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని 108 అంబులెన్స్‌ను వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి, రూ.500లకు గ్యాస్ కనెక్షన్, రైతు రుణమాఫీ, రైతుభరోసా, వనమహోత్సవం తదితర పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన



మాట్లాడుతున్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతమయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేనందున ప్రత్యేక అధికారులు ఉదయం వేళలోనే తమతమ మండలాలు, గ్రామాలలో జెండావిష్కరణ జరిపి, జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకలకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో లేనిపక్షంలో మండల కేంద్రాలలో ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జెండావిష్కరణ చేయవచ్చని సూచించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా నిర్ణీత గడువులోపు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులను సైతం ఉత్తమ జీ.పీలు, వార్డులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పి సీఈఓ ఉష, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొక్కలే జీవనాధారం

- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- నాగిరెడ్డిపేట్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మానవ మనుగడకు మొక్కల జీవనాధారం అని ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలను నాటాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేపట్టారు. పచ్చదనం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాల్‌తుమ్మెద గ్రామంలో గల రైతు వేదికలో తెలంగాణ క్రీడ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మాల్‌తుమ్మెద శివారులో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను పలు విషయాల అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ తర్వాత తమ లక్ష్యం ఏమని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. ఎండాకాలం సెలవులు అనంతరం తిరిగి పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాలలో ఎలాంటి తేడాలు కనిపించాయని విద్యార్థులను అడుగగా కొత్తగా ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు, కొత్త చాక్‌బోర్డు, తాగునీటి సౌకర్యం, కిటికీలు, డోర్లు తదితర సదుపాయాలు చాలా బాగున్నాయని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. రోగులకు ఎలాంటి చికిత్సలు అందిస్తున్నారని కామారెడ్డి డిఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌ను నాగిరెడ్డిపేట్ మండల మెడికల్ ఆఫీసర్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను నియమించాలని విద్యార్థులు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, డిఏఓ విజయలక్ష్మి, ఎల్లారెడ్డి డిఎల్‌పిఓ సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, ఎంఈఓ వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజధాని, ఏవో విజయ శేఖర్, పశువైద్యులు రవికుమార్, ఏపీఓ సాయిలు, ఎస్సై మల్లారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చెట్టుకు నీరు పోస్తున్న కలెక్టర్

కలెక్టర్‌కు రాఖీ కట్టిన డ్వాక్రా మహిళలు..

నాగిరెడ్డి పేట్ మండలంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమానికి హాజరైన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్‌కు డ్వాక్రా మహిళలు రాఖీ కట్టారు. వారం రోజుల్లో రానున్న రాఖీ పండుగను పురస్కరించుకొని తొలిసారిగా నాగిరెడ్డి పేట మండలానికి విచ్చేసిన కలెక్టర్‌కు డ్వాక్రా మహిళలు రాఖీ కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులను నియమించండి..

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని కోరుతూ నాగిరెడ్డిపేట మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్‌కు మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజదాస్ వినతిపత్రాన్ని సమర్పించారు. త్వరలోనే అధ్యాపకుల నియామకం జరుగుతుందని కలెక్టర్ తెలిపినట్టు వారు పేర్కొన్నారు.

వన సేవకుడిని సన్మానించిన జిల్లా కలెక్టర్..

మండలంలోని మాల్‌తుమ్మెద రైతు వేదిక వద్ద మొక్కలు నాటి ప్రతిరోజు నీళ్లు పోస్తున్న వణ సేవకుడు రాములును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాములును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ వంతు మొక్కలు నాటాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



కంఠేశ్వర్ : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాదులపై పోలీసుల భౌతిక దాడిని నిరసిస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో నిరసన చేపట్టారు. అంతకుముందు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు బార్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కక్షిదారుల ప్రయోజనాలే పరమావధిగా న్యాయవాదులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తారని ఆయన అన్నారు. వ్యక్తిగత పనికోసం కాకుండా చట్టబద్ధమైన పనికోసమే వెళ్లినవారిపైన అధికారిక విధులలో ఉన్న పోలీసులు చట్ట వ్యతిరేకంగా దాడులు చేయడం నేరమని జగన్ పేర్కొన్నారు. న్యాయవాద రక్షణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసన వ్యవస్థల ద్వారా తయారీ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్లను ఉమ్మడి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నాయని బాధ్యులైన పోలీసు అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా ఉండాల్సిన పోలీసులే చట్టవ్యతిరేకమైన చర్యలకు దిగడం సహించరానిదని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, దొంపల్ సురేష్, అందెల దీపక్, కుమార్ దాసు, ఆల్గోట్ రవీందర్, భాను చందర్, విశ్వక్ సేన్ రాజ్, సామెల్, నూరోద్దీన్, విఘ్నేష్, నూర్జహాన్, జోరీగ సుదర్శన్, మానిక్ రాజు, శ్రీనివాస్, రవి ప్రసాద్, పుణ్యరాజ్, సాయిలు, నరేష్, బాలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ పిలుపుమేరకు రెండు రోజుల విధుల బహిష్కరణలో భాగంగా బార్ అసోసియేషన్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోల శ్రీకాంత గౌడ్ మాట్లాడుతూ.. జనగామలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఫెడరేషన్ పిలుపు మేరకు గురువారం విధులను బహిష్కరించినట్టు ఆయన తెలిపారు. న్యాయవాదులపై తరచూ పోలీసులు దాడి చేయడం సరైన పద్ధతి కాదని ఎవరైతే న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులు ఉన్నారో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని అన్నారు. వాళ్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలుచేయాలని అన్నారు. న్యాయవాదులపైనే ఇలాంటి దాడులు జరిగితే సామాన్య ప్రజలపై పోలీసుల తీరు ఎలా ఉంటుందోనని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల గోపి, జగన్నాథం, శంకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గోవర్ధన్, నారాయణ, అమృతరావు, శ్రీధర్, రజనీకాంత్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

వీధుల్లో పెరిగిన పిచ్చి గడ్డి

- గడ్డిమందు పిచికారీ చేయించాలంటున్న స్థానికులు
- పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది



దారికి ఇరువైపుల పిచ్చిమొక్కలు పెరిగిన దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వీధుల్లో విచ్చలవిడిగా గడ్డి పొదలు పెరిగిపోయి అడవులను తలపిస్తున్నాయి. తద్వారా ఇండ్ల మధ్యన పాములు సంచరిస్తున్నాయని.. అయినా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీలో, ఇండ్ల మధ్యలో రోడ్లకు ఇరువైపులా గడ్డి మొక్కలు ఏపుగా దట్టంగా పెరిగిపోయాయని, మురికి కాలువలో సైతం గడ్డి పెరిగిందని చెబుతున్నారు. దోమలు, పాముల బెడద ఎక్కువైందని, పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉండడం, దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అంటున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే గడ్డి మందు పిచికారీ చేయిస్తేనే దోమలు, పాముల బెడద తగ్గుతుందని రోగాలు అదుపులోకి వస్తాయని, వెంటనే మురికి కాలువలు శుభ్రం చేసి వీధుల్లో గడ్డి మందు పిచికారి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చినుకు పడితే చిత్తడే



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని అంజనీ గ్రామంలో రోడ్డు బురదమయంగా మారింది. దాంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు చినుకు పడితే అంత చిత్తడిగా మారుతుందని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంజనీ గ్రామం నుంచి లింగంపల్లి వరకు వివిధ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి పని నిమిత్తం రోజు ప్రయాణం చేస్తుంటారు. కొద్దిపాటి వర్షం కురిస్తేచాలు దాదాపు 200ల మీటర్ల రోడ్డు అంజనీ గ్రామంలో అంత బురదమయంగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది. సిసిరోడ్డుపై మట్టిపెరిగి వర్షంలో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని రోడ్డుపై పెరిగిన బురదను తొలగించేవారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే చాలు రోడ్డుపై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడుతుందని, వాహనదారులు జారిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జనాలు వాపోతున్నారు. ఏదిఏమైనా అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించి ప్రయాణించే వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని జనాలు కోరుతున్నారు.

ఫోక్సో కేసులో వ్యక్తికి ఏడేండ్ల జైలు శిక్ష

- జిల్లా ఎస్పీ సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

బాలికపై లైంగిక దాడి కేసు (ఫోక్సో)లో నేరస్తుడు అయిన గుడ్డేల రాములు, (41) వ్యక్తికి 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్‌సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారని జిల్లా ఎస్పీ సింధు శర్మ పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. లింగంపేట్ మండలానికి చెందిన 8 ఏళ్ల బాలిక 2018 జులై 07న స్కూల్ నుంచి ఇంటికి వచ్చి ఇంటి బయట ఆడుకుంటుంది. మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన ఎల్లపురం (గుడ్డేల) రాములు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో ఆమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారీ కూలీ పనుల వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో 2018 జులై 08న స్థానిక లింగంపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ సింధుశర్మ

పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అవడంతో 7సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి సీఐ సుధాకర్, ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ, రవీంద్రనాయక్, ప్రస్తుత ఎస్ఐ చైతన్యరెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి.మురళి, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్‌రావు, కానిస్టేబుల్ కిరణ్‌గౌడ్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

దేశాన్ని కాపాడుకుందాం

- కేంద్ర వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
- ఆగస్టు 9న కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ నిరసనలు
- జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అండ్ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని, ఆగస్టు 9న కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ నిరసనలను జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అండ్ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం నగరంలోని నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, వ్యవసాయ కార్మిక సంఘం పెద్ది వెంకట్ రాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదన్నారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలపడుతుందని వివరించారు. జాతీయ వనరులు, సంపదను లూటీ చేస్తున్నదని తెలిపారు. ఎందరో త్యాగధనులు, పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. అందుకు ఆగస్టు 9 క్విట్ ఇండియా డే సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని, ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జన జాగరణ నిర్వహించాలని జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అండ్ సంయుక్త కిసాన్ మోర్చాలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. నిరసన కార్యక్రమాలను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు నాయకులు పిలుపునిచ్చారు.

పార్టీకి దూరమైనా.. మా హృదయాల్లోనే..

- కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులుగా, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా 11 సంవత్సరాలపాటు సేవలందించిన మహనీయుడు కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య అని సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు పెద్దివెంకట్రాములు అన్నారు. గురువారం ఉదయం అకాల మరణం చెందిన బుద్ధదేవ్ భట్టాచార్యా చిత్రపటానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన తుదిశ్వాస విడిచి భౌతికంగా దేశానికి, పార్టీకి దూరమైనా తమ హృదయాలలోనే ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాద బీజేపీ విధానాలను, మతోన్మాద, కులం, మతం విధానాలను వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు ప్రత్యక్షంగా పరోక్షంగా చేసిన గొప్ప వ్యక్తి, లౌకికవాది, కమ్యూనిస్టు బుద్ధదేవ్ భట్టాచార్య అన్నారు. ఆయన గతంలో రైతాంగ పోరాటంలో పాల్గొని దేశంలో ఎక్కడా లేని విధంగా పశ్చిమ బెంగాల్లో 12.1/2 లక్షల ఎకరాలు పంచి నిరుపేదలను రైతులను చేసిన ఘనత పశ్చిమ బెంగాల్ సీపీఐ(ఎం) ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అందులో బుద్ధదేవ్ భట్టాచార్య ప్రధాన పాత్ర పోషించారని కొనియాడరు. జ్యోతిబసు తర్వాత పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని సీఎంగా పాలించడమే కాకుండా సీపీఐ(ఎం)ను బలోపేతం చేస్తూ కాపాడుతూ వచ్చిన మహనీయుడని పెద్ది వెంకట్రాములు కొనియాడారు. ఆయన ఆశయ సాధనే ఆయనకు గొప్ప నివాళి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులందరూ కట్టుబడి ఉండాలని, దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, నాయకులు, కార్యకర్తలు కటారి రాములు, ఎస్.సాయగౌడ్, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

బెల్ట్ షాపులను ఎత్తివేయాలని నిరహార దీక్ష

• ముందస్తుగా కృపాజ్యోతి అరెస్ట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలో బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరహార దీక్ష చేపట్టబోతున్న తెలంగాణ ప్రజా సైన్యం పార్టీ నాయకురాలు కృపాజ్యోతిని గురువారం నిజామాబాద్ నాలుగవ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. మద్యం మహమ్మారి వలస్థు ఎన్నో కుటుంబాలు, ఎందరివో జీవితాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. కాబట్టి ఈ బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని చేయవద్దని అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలోని బెల్ట్ షాపులను మూసివేసే వరకు తన ఈ పోరాటం ఆగదని, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా ఈ పోరాటాన్ని మాత్రం ఆపేది లేదని స్పష్టం చేశారు. తనకు ఎవరు అండగా వచ్చినా, రాకపోయినా ఈ నా పోరాటాన్ని కొనసాగిస్తూనేఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాప్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రవి స్కూల్‌లో ఖేలో ఇండియా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత్ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి కిరీటి (ఖేలో ఇండియా రైసింగ్ టాలెంట్ డెంటిఫికేషన్) కార్యక్రమం రవి పాఠశాలలో నిర్వహించారని పాఠశాల కరస్పాండెంట్ సరళ మహేందర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఖేలో ఇండియా ప్రోగ్రాం మా పాఠశాలలకు అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్‌పై దృష్టి కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు వారి ప్రతిభ కనబరచటానికి మంచి అవకాశం అన్ని అన్నారు. ఈ ఎంపికలు నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంబంధించిన బృందం స్పోర్ట్స్ అథారిటి కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రావు, అథ్లెటిక్స్ కోచ్ సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహించారు. సుమారు 100 పైగా విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ శ్యామ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా ఉచితంగా ఆవుపాలు పంపిణీ

• నేడు నాగుల పంచమి

నవతెలంగాణ-ఆర్మూర్

శ్రావణం అంటేనే పండుగల మాసం ఈ నెలలో వచ్చే ప్రముఖ పర్వ దినాల్లో నాగుల పంచమి ఒకటి నేడు జిల్లా వ్యాప్తంగా నాగదేవతల ఆలయాలు, శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు నాగుల పంచమి సందర్భంగా నాగదేవత ఆలయాలు ముస్తాబయ్యాయి.

కళ్ళు కడగనున్న అక్కాచెల్లెళ్లు..

నాగుల పంచమి పండగ సందర్భంగా అన్నదమ్ములకు సోదరీమణులు ఆవుపాలతో కళ్లను కడగడం ఈ పండగ ఆనవాయితీ. అనంతరం సోదరులు సోదరీమణుల ఆశీస్సులను తీసుకొని కానుకలను ఇస్తారు. ఇలా ఈ పండగ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తోంది..



ఆవుపాలను పంపిణీ చేస్తున్న పలువురు (ఫైల్)

30 ఏళ్లుగా ఉచితంగా ఆవుపాలు పంపిణీ..

గత 30 సంవత్సరాలుగా నాగుల పంచమి పర్వదినం సందర్భంగా పట్టణంలో పీసీసీ మాజీ కార్యదర్శి శ్రీనివాస్ ఖాందేష్ మాతృమూర్తి ఖాందేష్ గంగుబాయి ఆధ్వర్యంలో ఆవుపాలను పంపిణీ చేస్తారు. పట్టణంలోని జిరాయత్ నగర్‌లోగల వారి స్వంత ఇంటివద్ద ప్రతి సంవత్సరం దాదాపు 500 మందికి. ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేస్తున్నారు. 85 సంవత్సరాలల వయసులోనూ ఆమె ప్రతిరోజు ఆవుల బాగోగులు చూస్తారు. శ్రీనివాస్ ఖాందేష్ నాన్న ఖాందేష్ రామయ్య ఈ ఆవుపాల ఉచిత పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి కుటుంబ సభ్యులు ఈ ఆనవాయితీని నిరాటంకంగా కొనసాగించడం గొప్ప విషయం. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, లీగల్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ మహిళా న్యాయవాది సంగీత ఖాందేష్ మాట్లాడుతూ.. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేయడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు.

సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం..



మా కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం, ఆవుపాలు పంపిణీ చేయడం మాకు సంతోషంగా ఉంది.

- ఖాందేశ్ సంగీత, కౌన్సిలర్, న్యాయవాది, ఆర్మూర్

మైనర్ బాలికలపై లైంగికదాడులను అరికట్టాలి

• ఐద్వా ఆధ్వర్యంలో ఏవోకు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ గురువారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఈ మధ్యకాలంలో మైనర్ బాలికలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ మధ్యకాలంలో దాదాపు ఆర్మూర్‌లో ఆరు ఘటనలు, నిజామాబాద్ నగరంలో దాదాపు నాలుగు నుంచి ఐదు ఘటనలు జరిగాయని, రెండురోజులక్రితం బోధన్‌లో రెండు రోజుల క్రితం జరిగింది. అనేక మండలాల్లో జిల్లా వ్యాప్తంగా జరుగుతూ ఉన్నాయన్నారు. మైనర్ బాలికలపై హత్యాచారానికి పాల్పడుతున్న మృగాళ్లపై ఫోక్సో చట్టం అమలు పరిచి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బయటకు వెళ్లిన ఆడపిల్ల ఇంటికి వచ్చేంతవరకు కన్న తల్లిదండ్రులు భయపడుతూ బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

వీటిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

సిపిఎం ఆధ్వర్యంలో భట్టాచార్య మృతికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రి నగర్‌లోగల పార్టీ కార్యాలయంలో గురువారం పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి ఈరోజు కలకత్తాలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మరణించారన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు చిన్ననాటి నుండి సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు ఎదిగాడని కొనియాడారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బి రవి, లాల్యానాయక్, నవీద్ భాయ్, కుల్దీప్ శర్మ, శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్లతో కాంగ్రెస్ పార్టీలో చేరిన చైర్మన్

• పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ధర్పల్లి సహకార సొసైటీ చైర్మెన్ చెలిమేల మల్లికార్జున్ తనతోపాటు 9 మంది డైరెక్టర్లతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రైతంగానికి 2 లక్షల రుణమాఫీతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు దశలవారీగా అమలు చేస్తూ రాష్ట్రప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే డా, భూపతి రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీలు మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. తనతో పాటు వైస్ చైర్మెన్ గున్నయ్య, డైరెక్టర్లు, పుప్పాల మహేందర్, సభవత్ విట్టల్, రఘు, సాలెహా బేగం, పెండ ప్రేమలత, మాలవత్ బాలు, నౌసిలాల్,పోతారాజు, కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమేల నర్సయ్య, చెలిమేల శ్రీనివాస్, మంగీత్య లోక్కిడి రాములు, సురేందర్ గౌడ్,పుప్పాల సుభాష్, రామడుగు మహేందర్, చెలిమేల గంగాధర్, తదితరలు పాల్గొన్నారు.



చైర్మన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు క్యాంప్‌ను వినియోగించుకోండి



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి తరపున ఆగస్టు 16న అరవై సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు సీనియర్ సిటిజెన్లు, రిటైర్డ్ ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ యూనియన్ నిజామాబాద్ అధ్యక్షులు శిల్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు , ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, పూర్ణచంద్రరావు, లింగయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, నిజామాబాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మగవారికి, స్త్రీలకు అల్ట్రా సౌండ్, ఈసీజి, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్లకు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ క్యాంపు ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్ ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రతిమా రాజ్, డాక్టర్ సూరి తదితర వైద్య బృందం నేతృత్వంలో ఈ క్యాంపును నిర్వహిస్తారని వారు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా



నవతెలంగాణ-బాల్కొండ

మండలకేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, వర్షపు నీరు నిల్వ ఉండి కాలనీలో బురద గుంటలు ఏర్పడి దోమలు, పందులు, కుక్కలు అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాయని అన్నారు. దీంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, దీనిని నిరసిస్తూ గురువారం కాలనీవాసులు గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. ఇంటి పన్నులు బలవంతంగా వసూలు చేస్తున్నారని, కానీ మౌలిక సదుపాయాలు కల్పించలేక పోతున్నారని వారు తెలిపారు. ఇకనైనా కాలనీలో తమకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, వారు స్థానిక పంచాయతీ అధికారికి విన్నవించారు. అనంతరం ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి : ఎస్సై

నవతెలంగాణ-భీంగల్

విద్యార్థులు తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్సై హరిబాబు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో చదువుకు ఆటంకం పరుస్తున్నారని అన్నారు. దీంతో కొందరు అవమానం భరించలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని, ఇలాంటివి చట్టరీత్యా నేరమని, వీటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదివి జూనియర్ విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలవాలని తెలిపారు.

అలాగే విద్యార్థులు గల్ఫ్ మోజులోపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, లెక్చరర్లు కృష్ణ దాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కార్మికుల సమస్యలను పర్కిరించకుంటే సమ్మె

• బిఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్స్, ఫిల్టర్ బెడ్స్, శానిటేషన్ జవాన్లకు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19,500 ఇవ్వాలని గత సంవత్సరం నుండి మున్సిపల్ కమిషనర్, మేయర్, జిల్లా కలెక్టర్, కార్మిక అధికారులకు పలు దఫాలుగా వినతిపత్రాలు అందించామని, ధర్నాలు చేశామని అయినా సరే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ (బిఎల్ టియు) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు. గురువారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడే కానుకగా ప్రకటిచిన వెయ్యి రూపాయలను డ్రైవర్స్ వేతనాల నుండి కట్ చేస్తే డ్రైవర్స్ మెరుపు సమ్మెకు దిగారన్నారు. దీంతో వెయ్యి రూపాయలు తిరిగి చెల్లిస్తామని కమిషనర్ చెప్పి దాదాపు సంవత్సరం కావస్తున్న ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల రిపేర్ కోసం మెకానిక్ షెడ్ ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నా కార్పొరేషన్ పట్టించుకోవడంలేదన్నారు.కార్మికులకు రేన్ కోట్లు, క్యాప్స్, షు, గ్లౌజ్ లు ఇతర పనిముట్లు ఇవ్వాలని మే నెలలోనే వినతిపత్రం ఇచ్చామన్నారు.

మొత్తం వర్ష కాలం అయిపోవచ్చింది గత 20 రోజులుగా ఔట్‌సోర్సింగ్ కార్మికులు వర్షంలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మున్సిపల్ కార్పొరేషన్ వాహనాలు రిపేర్ కు డ్రైవర్స్ కారణమంటున్న ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే ఇంజనీరింగ్, శానిటేషన్ నుండి అధికారులను నియమించి వెంటవెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, డ్రైవర్స్, శానిటేషన్, జవాన్ల నాయకులు నవీన్, ఎల్లయ్య, రాహుల్, హరీష్, మురళి, శ్రీశైలం, నవీన్, ప్రశాంత్, నందబాయి, విజయ, విద్య, మోహన్ గౌడ్, కె. హరీష్,శంకర్, కె. సహదేవ్, ఫెరోజ్ ఖాన్, రితేష్, నీరడి సాయిలు, కిరణ్, కె.వెంకట స్వామి, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

24వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 24 వ వార్డ్ స్వచ్ఛదనం పచ్చదనం 4 వ రోజులో భాగంగా నిజాంసాగర్ కెనాల్‌లో దోమలు, దోమల లార్వా నివారణకై మున్సిపల్ సిబందితో ఆయిల్ బాల్స్‌ను వేయించారు. అలాగే నీరు నిల్వ ఉన్నప్రాంతాల్లో దోమల నివారణకు మలాథియాన్ స్ప్రే చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆకుల రాము మాట్లాడుతూ పరిసరాలను ప్రజలు శుభ్రాంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు కార్యక్రమంలో వార్డ్ ప్రత్యేక అధికారి చలం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ మున్సిపల్ సిబ్బంది పూర్ణ మౌళి, దత్తారెడ్డి, మహేష్, బాబురావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దాడులపట్ల నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు అన్నారు. పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి నరసింహ రెడ్డి మాట్లాడుతూ... ఇకనైనా దాడులను ఆపాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉదయ్, తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటిన లయన్ సహారా బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్ సహారా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్య నగర్ మెయిన్ రోడ్డు పక్కన మొక్కలను నాటారు. ఇప్పటివరకు 80 మొక్కలను నాటినట్టు అధ్యక్షులు నరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో కుల అధ్యక్షులు లయన్ నరసింహారావు, కార్యదర్శి లయన్ ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ లక్ష్మి రెడ్డి, జిల్లా కార్యదర్శి లయన్ ఉదయ సూర్య భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

15 రోజులు సెలవుల్లో జిల్లా మద్యపాన నిషేధ ఆప్కారి శాఖ అధికారి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా మద్యపాన నిషేధ ఆప్కారి శాఖ అధికారి మల్లారెడ్డి వ్యక్తిగత కారణాలతోనే సెలవులపై వెళ్లినట్టు నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మరి ఏ ఇతర కారణాలు కాదని పేర్కొన్నారు. మరో 15 రోజుల్లో వస్తారని తెలిపారు.

లోవోల్టేజి సమస్య తీర్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

• ఎస్ఈ : రవీందర్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దమ్మన్నపేట సబ్‌స్టేషన్‌లో నూతనగా కోటి 20 లక్షలతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం టిజీ ఎన్పిడిసిఎల్ నిజామాబాద్ ఎస్ఈ రవీందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో గత కొన్ని నెలలుగా లోవోల్టేజి సమస్య ఏర్పడిందని ఇందుకు కారణం వ్యవసాయానికి వాడే బోరు మోటార్లు అధికం కావడం ద్వారా లోడ్ పెరిగి తరచూ విద్యుత్ సమస్యలు ఏర్పడిందని అన్నారు. సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం కొరకు ఇందుకు అదనంగా 5.0ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇకపై వ్యవసాయానికి, డొమెస్టిక్ విద్యుత్ వాడకానికి గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందేవిధంగా పూర్తి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. దీంతో వినియోగదారులకు, మాసిబ్బందికి ఊరట కలిగిందని అన్నారు. కార్యక్రమంలో డిఈ డిచ్ పల్లి ఉత్తమ్, డిఈ ఎంఆర్టీ, ఎస్డిఈ ఎస్పిఎం నటరాజ్, ఏఈ టీఆర్ఈ ఇలియాజ్, ఏఈ ప్రొడక్షన్ గంగాధర్, ఏఈ ధర్పల్లి జగదీశ్, సబ్ ఇంజీనియర్ గౌతమ్, సిబ్బంది, రెడ్డి, సుభాష్‌రెడ్డి, పీర్ సింగ్, మనసు,తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని కోమన్‌పల్లి ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. వర్షాకాలంలో విద్యార్థులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తూ, తీసుకోవాల్సిన చర్యలపై కోమన్‌పల్లి ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ.. దోమ తెరలు వాడకం , ఇంటి పరిసరాల్లో నీటి నిలువ ఉండకుండా చూడడం గురించి జాగ్రత్తలు వివరించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు పెద్ద చిన్నయ్య మాట్లాడుతూ హ్యాండ్ వాష్ రకాలు, పౌష్టిక ఆహారం, పండ్ల వినియోగం గురించి విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ నవీన్, ఆశ వర్కర్ శ్యామల , కారోబర్ నవీన్ ,అంగన్ వాడి ఉమా రాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాణి పౌల్ట్రీ ఫామ్‌కు బెస్ట్ ఫార్మమెన్స్ అవార్డు



అవార్డును అందుకుంటున్న అశోక్

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో నిర్వహిస్తున్న రాణి పౌల్ట్రీ ఫామ్ కు రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ఫార్మమెన్స్ అవార్డు దక్కింది. నూతన విధానాలు పాటిస్తూ అధిక దిగుబడులు వచ్చేందుకు అందరి కృషితోనే ఈ అవార్డు తమ పౌల్ట్రీ ఫామ్‌కు వచ్చిందని ఫామ్ యజమాని మట్ట అశోక్ తెలిపారు. తెలంగాణలోనే మొదటి స్థానంలో రాణి పౌల్ట్రీ ఫామ్ నిలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కంపెనీ వారికి తగిన కృషి చేస్తానన్నారు. అవార్డు రావడంతో స్థానికులు ఆయనను ప్రశంసించారు . ఈ అవార్డును ఇంటర్నేషనల్ వెంకట్ కంపని ఏరియా మేనేజర్ భగవంత్ రెడ్డి ఈ అవార్డును ఆయనకు అందజేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన అంకాపురం అల్లూరి వనిత రాజేశ్వర్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలు గురువారం ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పైడి రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాలెపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

బైకు కొనివ్వలేదని హత్య



హత్యకు గురైన నాగన్న

- తండ్రిని చంపిన కొడుకు

నవతెలంగాణ-మద్నూర్

బైకు కొనివ్వలేదని కొడుకు తండ్రిని చంపాడు. ఈ ఘటన బుధవారం రాత్రి మద్నూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ విజయ్ కొండ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అర్జున్ తన తండ్రి అయిన నాగన్న (64)ను బైక్ కొనివ్వాలని అడిగాడు. దీంతో తండ్రి బైక్ వద్దు అన్నందుకు అర్జున్ తండ్రి తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో నాగన్న మృతిచెందాడు. మృతుడి భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

దోమకొండకు అదనపు బస్సులు వేయాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రం నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి అదనపు షటిల్ బస్సులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీరెడ్డికి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లోని వందలమంది విద్యార్థులు, ప్రజలు కామారెడ్డి జిల్లాకు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. బీబీపేట్ మండలం నుంచి వచ్చే బస్సులలో ప్రయాణికులు చాలా మంది రావడంతో దోమకొండ మండలం ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అదనపు బస్సులు వేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎం ఇందిరా, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ

గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు పర్మినెంట్ చేసి వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందని కానీ ఇప్పటివరకు ప్రభుత్వం వచ్చి 7 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ కార్మికులను పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదని, పనిచేసినా జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్పెషల్ స్టేటస్ కల్పించాలని, లేకపోతే గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్, మండలాధ్యక్షులు ఆజామ్, ఉపాధ్యక్షులు నర్సింలు, సాయిలు, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-బోధన్

కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టచార్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శంకర్‌గౌడ్ అన్నారు. గురువారం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య కలకత్తాలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందిన సందర్భంగా బోధన్ పట్టణంలో ఆయనకు నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాణంలో కామ్రేడ్ భట్టాచార్య కీలకమైన వ్యక్తి అని అన్నారు. అతను తన జీవితాన్ని ప్రజల కోసం కార్మిక వర్గం కోసం త్యాగం చేశారని తెలిపారు. నిరంతరం వామపక్ష ఉద్యమంలో పనిచేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు రావాలని భావించేవారని అన్నారు. అనేక కార్మిక సంఘాలను నిర్మించి నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే వారిని అన్నారు. సుమారు 9 సంవత్సరాల పాటు



నివాళులర్పిస్తున్న నాయకులు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి నిరంతరం ప్రజలకు సేవ చేశారని అన్నారు. నాయకులు ఎందరున్నా ప్రజల కోసమే తమ జీవితాన్ని అంకితం చేసే నాయకులు ఈ కాలంలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం.గంగాధరప్ప, దాసి గోపి, పత్రి ఎల్లప్ప, ఎం.బసంతి, పేట పోశెట్టి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు బాన్సువాడ పట్టణంలోని కోర్టులో గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాదుల దంపతులపై దాడి చెయ్యడానికి నిరసనగా నేడు బాన్సువాడ కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి మాట్లాడుతూ.. న్యాయవాది దంపతులైన అమృత రావు, కవిత రావు లపై పోలీసుల దాడిని ఖండించారు. తెలుగు రాష్ట్రాల్లో పలు కేసుల్లో వాదిస్తున్న న్యాయవాదులపై దాడుల పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులు చెయ్యడం సరికాదన్నారు. న్యాయవాదులు లక్ష్మారెడ్డి, ఖలీల్, మొగులయ్య, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకోసం మొక్కలు నాటాలి

- బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెంపుడు కుక్కలకు టీకాలు వేసే విధంగా గ్రామంలో కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థి తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని వాటిని సంరక్షించే బాధ్యత తమ ఎదుట విద్యార్థులకు సూచించారు. మొక్కల వల్ల కలిగే లాభాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోగ్యశాఖ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌మిల్ గ్రామంలో మొక్కలు నాటిన ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్

పేపర్‌మిల్ గ్రామంలోని గురువారం ఎంపీడీవో వెంకటేష్, జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్, గ్రామ ప్రత్యేక అధికారి మునినాయక్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఖాళి స్థలాలలో మొక్కలు నాటుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి భాస్కర్, అంగన్వాడీ కార్యకర్త, స్థానిక నాయకులు రాఘవేందర్, నజర్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి గిరిజన మోర్చా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల బీజేపీ గిరిజన మోర్చా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నునవత్ రాందాస్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు నవీన్ నాయక్, జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

వీరన్నగుట్ట తండాలో సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట తండాలో స్థానిక పోలీస్ యంత్రాంగం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్లైన్ ద్వారా నేరగాళ్ల మోసం చేసే అవకాశం ఉందని, ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఫోన్‌ను పోలీసుల వద్దకు తీసుకురావాలని వారు సూచించారు. అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోకూడదని వారు అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాబురావు, హెడ్ కానిస్టేబుల్ సునీత, శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్ శృతి, మమత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో యాంటీ రాబిస్ టీకాలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల పశువైద్యశాలలో యాంటీ రాబిస్ టీకాలు అందుబాటులో ఉన్నట్లు పశువైద్యాధికారి రవికుమార్ గురువారం తెలిపారు. గురువారం 14 పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు చేసినట్లు ఆయన తెలిపారు. తమ తమ ఇండ్ల వద్ద ఉన్న పెంపుడు కుక్కలకు, గ్రామంలో కుక్కలు యాంటీ రాబీస్ టీకాలు వేస్తున్నట్లు ఆయన వివరించారు. వ్యాక్సినేషన్‌లో ఎల్లారెడ్డి విఏవి హెచ్.సాయిరెడ్డి, విఏ విజయ, ఓఎస్ జయరాజ్, గంగారాం రమేష్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అస్మా అఫ్రీన్ తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మోతిబిందు నిర్ధారణ, కంటి పరీక్షలను, ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య సహాయ అధికారి హరికిషన్ రావు ఆధ్వర్యంలో ప్రతి బుధవారం కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ అవకాశాలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిత్రునికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2007-08 సంవత్సరంలో చదువుకున్న చిన్నబాబుకు ఆర్థిక పరిస్థితి, ఇటీవల తన భార్య, నాన్న చనిపోవడం, వాళ్ళ పాప ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి రూ.18వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చదువులో రాణించిన విద్యార్థులకు పారితోషికం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతినెలా చదువులో రాణించినందుకు ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు పుత్రుడు కృష్ణ చైతన్య, స్నేహితులు సాత్విక్‌రెడ్డి అమెరికా నుంచి నగదు రూపంలో ప్రతినెల చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు రూ.500 చొప్పున మొత్తం 5000 రూపాయలు విద్యార్థులకు అందజేయనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించడానికి నగదు పారితోషికాన్ని అమెరికా నుండి అందజేస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓంశాంతి ఆధ్వర్యంలో రక్షాబంధన్

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలో ఉన్న ఓంశాంతి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంశాంతి సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ తునికి వేణుకు రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాఖీని కట్టారు. అనంతరం రక్షాబంధన్ పండుగ గురించి వివరించారు. కార్యక్రమంలో ఓంశాంతి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా విశేష సేవలు అందించి పదోన్నతిపై మద్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రచ్చశివకాంత్‌ను పాఠశాల తరఫున శాలువా, పూలదండ, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు రచ్చ శివకాంత్ విద్యార్థులకు చక్కని చదువుతోపాటు భవిష్యత్తు బాటలకు దారి చూపారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, ఉపాధ్యాయులు సందీప్, గంగారం, విజయ్, అర్జున్, భానుసార్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో ఎమ్మెల్యే మదన్మోహన్

నవతెలంగాణ-లింగంపేట్

అమెరికా దేశంలోని టెక్సాస్ నగరంలో తెలంగాణ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. అమెరికా దేశంలోనే టెక్సస్ నగరంలో తెలంగాణ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

వైరల్ ఫీవర్‌పై ఇంటింటి సర్వే, అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దండిగుట్ట గ్రామంలో వైరల్ ఫీవర్‌పై ఇంటింటి సర్వేను నిర్వహించినట్లు ఎంపీఓ రఫీ అహ్మద్, గ్రామ కార్యదర్శి శిభ శబ్బం పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని గిరిజన తండాలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త కవిత తదితరులున్నారు.

పొదుపు తప్పనిసరి

నవతెలంగాణ-లింగంపేట్

తపాల శాఖలో చిన్న మొత్తాల పొదుపు తప్పనిసరిగా చేసుకోవాలని తపాల శాఖ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ డిసిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి తపాలా శాఖ స్కీమ్స్ ప్రజలకు వివరించారు. అనంతరం పోస్టాఫీస్ వద్ద సమావేశం నిర్వహించి సేవింగ్స్ ఖాతాలు, ఇన్సూరెన్స్ స్కీమ్స్ మొదలగు వాటిగురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఓ మెహబూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల వద్ద అపరిశుభ్రత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి అంగన్వాడీ కేంద్రాలకు ముందు పెద్దపెద్ద నీటి గుంతలు ఏర్పడగా వాటిని పూడ్చాలని గ్రామ కార్యదర్శి సతీష్ చంద్రను ఎంపీడీవో గురువారం ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, అంగన్వాడి టీచర్ నజ్మా సుల్తానా, గ్రామ కార్యదర్శి సతీష్ చంద్ర, కారోబార్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో వైరల్ ఫీవర్‌పై ఇంటింటి సర్వే గురువారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద పరిసరాలను పరిశుభ్రం చేయించినట్లు గ్రామ కార్యదర్శులు సలాం పేర్కొన్నారు. తాగునీటి నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సలాం, కారోబార్ కిరణ్‌రెడ్డి, వాటర్‌మాన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం పాల్గొన్న ఎంపీఓ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వివిధ గ్రామాలలో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గురువారం ఎల్లారెడ్డి ఎంపీఓ ప్రకాష్ పాల్గొన్నారు. ఉదయం బ్రాహ్మణపల్లి గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను సందర్శించి పరిసరాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పారిశుధ్య ఆవశ్యకతను తెలియజేశారు. తదుపరి వెల్లుట్లపేట గ్రామాన్ని సందర్శించి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో శ్రమదానంలో పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్షణికావేశాలకు లోనుకావొద్దు

- మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ

నవతెలంగాణ-బిచ్కుంద/మద్నూర్

విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నామని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గురువారం బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులకు భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు ఉంటాయని అందుకు తగువిధంగా మానసిక పరిపక్వతతో తయారవ్వాలని సూచించారు. మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని, అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని వాటికి బానిస కావద్దని సూచించారు. ఇటీవల ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో జరిపిన సర్వేల్లో ఇవే విషయాలు స్పష్టం



మద్నూర్ : అవగాహన కల్పిస్తున్న రమణ

అయ్యాయని తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని మానసిక అనారోగ్యానికి గురికావద్దని తెలిపారు. ఎవరికైనా మానసిక ఆందోళనకు గురవుతే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యంపై దృఢత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. కళాశాల అధ్యాపకులు శివ కుమార్ మాట్లాడుతూ వైద్యులు చెప్పిన విషయాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ మారుతి, సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్, అధ్యాపకులు శంకర్, సమిత, నాగరాజు, శ్యాం, ఆరోగ్య కార్యకర్తలు గంగామణి, బాలాబాయి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్నూర్ : విద్యార్థులు క్షణికావేశాలకు లోనుకావొద్దని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ సూచించారు. కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మద్నూర్‌లో మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీలేఖ, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.రమణ, కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగం మాట్లాడి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్, ఆరోగ్య కార్యకర్త స్వప్న, ఆశాలు, అధ్యాపకులు గంగాధర్, ధనుంజయ్, సంపత్‌రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మన జీవితంలో స్వచ్ఛదనం భాగం కావాలి

- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని మునిసిపాలిటీ 13వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి



మొక్కను నాటుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతూ మనం పీల్చడానికి స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. తాగే నీరు వాతావరణం కలుషితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పట్టణ ప్రజలంతా మొక్క నాటి కాపాడుకోవడానికి ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఆడంబరాలకు పోకుండా పెండ్లి రోజు పుట్టినరోజు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం పేరుతో డబ్బులు వృథాగా కాకుండా మొక్కలను పెంచాలని పెంచిన మొక్కలను సంరక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గాంధారి

ఇంటింటి సర్వేలో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని హెల్త్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తున్న జ్వరసర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఏకలవ్య స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపిడివో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో టెక్నాలజీని వాడాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

వ్యవసాయంలో టెక్నాలజీని వాడాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. పీపుల్ ఫర్ ఇండియా అగ్రిటెక్ సీరీస్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని రామారెడ్డి రోడ్డు గర్గుల్ వద్ద గల పిఎఫ్ఐ డెవలప్మెంట్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పిపుల్ ఫర్ ఇండియా అగ్రిటెక్ సీరీస్ అధికారులు ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ వాడకంపై రైతులకు వివరణ ఇచ్చారు. అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో టెక్నాలజీని వాడాలని రైతులకు సూచించారు.

మొక్కలు పెంచితే ఉచిత ఆక్సిజన్

నవతెలంగాణ-సదాశివనగర్

మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పొందవచ్చునని మండలంలోని మర్కల్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, పొలాల వద్ద, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని కోరారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని భిక్కనూరు పట్టణంలో ఆటో డ్రైవర్లు గురువారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల మండల అధ్యక్షులు సిద్ధ రాములు మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒకచోట ఆటో డ్రైవర్లు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మహిళలకు ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అప్పుల బాధలు, ఫైనాన్స్ వడ్డీలు, కుటుంబ భారం కారణంగా ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. భిక్కనూర్ మండలంలో ఆటో డ్రైవర్ శ్రీధర్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కారణంగా శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఆటో డ్రైవర్ల బతుకులు కష్టంగా మారిందని ప్రభుత్వం స్పందించి నెలకు 20వేల రూపాయల సహాయాన్ని అందజేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ శ్రీధర్ కు రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ధర్మారెడ్డి టు ముద్దాపురం రోడ్డు నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ధర్మారెడ్డి నుంచి ముద్దపురం వరకు నిర్మిస్తున్న ప్రధాన రహదారిపై గురువారం తాండూర్ గ్రామంలో రైతులతో ఎల్లారెడ్డి ఆర్‌డిఓ ప్రభాకర్ సిఐ రవీందర్ నాయక్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మించడానికి గ్రామంలో 33 మంది రైతులకు గాను 28 మంది రైతులు సానుకూలంగా ఉన్నట్లు అదేవిధంగా ఐదుగురు రైతులు తమ భూమిని రోడ్డు ఏర్పాటు చేయడానికి ఇవ్వబోమని స్పష్టం చేయడంతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఐదుగురిలో ముగ్గురు తమ భూమిని ఇవ్వడానికి సిద్ధపడగా ఇంకో ఇద్దరు రైతులు తమ భూమిని ఇవ్వబోమని స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎస్ఐ మల్లారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

మురికి కాలువల్లో పూడికతీత పనుల పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని పలు కాలనీల్లో గురువారం చేపట్టిన మురికి కాలువల్లో పూడికతీత పనులను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. మురికి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోతే మురికి నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని, తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే మురికి నీరు సవ్యంగా ప్రవహించి, కాలువలు శుభ్రంగా ఉంటాయన్నారు. ప్రజలు కూడా గ్రామంలో పారిశుధ్యానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్డుపై మురికి కాలువల్లో వేయకుండా ఇంట్లోనే నిల్వ ఉంచుకొని గ్రామపంచాయతీ చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. ప్రజల సహకారం ఉంటే గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్ర గ్రామంగా జిల్లాలో నిలపవచ్చు అన్నారు.

పారిశుద్ధ్య లోపం.. రోడ్డుపై నిరసన తెలిపిన మహిళలు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్


రోడ్డుపై బురదలో నాటు వేస్తున్న మహిళలు

మండలంలోని పల్లికొండ గ్రామంలో గ్రామ పంచాయతీకి వెళ్ళే రోడ్డు కనిపించకుండా చాలా అధ్వానంగా బురదయమంగా మారింది. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో స్థానికులు గురువారం ఆ రోడ్డుపైన వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. కొన్ని రోజుల నుండి క్లీన్ అండ్ గ్రీన్ పనులను చేపడుతున్న గ్రామ సెక్రెటరీ అధికారులు చర్యలు చర్యలు తీసుకుంటారేమోనని ఎదురు చూశామని స్థానికులు తెలిపారు. ఇకనైనా చర్యలు చేపట్టి రోడ్డు నుండి మట్టిని తొలగించాలని అంటున్నారు.

రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల టైం టేబుల్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ (ఎం ఏ, ఎం.కాం, ఎంఎస్ డబ్ల్యూ, ఎమ్మెస్సీ, ఎంటీఏ, ఎంసీఏ) రెండవ సెమిస్టర్, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సెస్ (ఏపీఈ, ఐపిసిహెచ్, ఐఎంబిఏ) ఎనిమిదవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ బి.ఎల్ఐఎస్సి రెండవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షల టైం టేబుల్ ను గురువారం విడుదల చేశారు.ఈ పరీక్షలు 27 ఆగస్టు నుండి ప్రారంభమై 06 సెప్టెంబర్ వరకు కొనసాగుతాయని పూర్తి వివరాలకు http//www.telanganauiversitt.ac.in వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్.యం అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.

పీజీ ఇంటిగ్రేటెడ్ కోర్సెస్ బ్యాక్ లాగ్ పరీక్షలు ప్రశాంతం

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ఎం ఏ, ఎం.కాం, ఎం ఎస్ డబ్ల్యూ, ఎమ్మెస్సీ, ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోడ్స్ (ఏపీఈ, ఐపిసిహెచ్, ఐఎంబిఏ, ఒకటవ, మూడవ, ఐదవ, ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు 08 వ ఈరోజు గురువారం ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ వర్సిటీ మెయిన్ క్యాంపస్, తెలంగాణ వర్సిటీ సౌత్ క్యాంపస్ బిక్నూర్, గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ నిజామాబాద్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ ఆర్ ఎన్ కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్ లో జరిగిన పరీక్షకు ఉదయం 153 మంది విద్యార్థులకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. 24 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలియజేశారు.

పీజీ కోర్సెస్ రెగ్యులర్ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతం

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ఎం ఏ, ఎం.కాం, ఎమ్మెస్సీ, రెగ్యులర్ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు రెండవ ఈరోజు ప్రశాంతంగా జరిగాయని,ఈ పరీక్షలు తెలంగాణ వర్సిటీ మెయిన్ క్యాంపస్, తెలంగాణ వర్సిటీ సౌత్ క్యాంపస్ బిక్నూర్, గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ నిజామాబాద్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ ఆర్ ఎన్ కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్‌లో మధ్యాహ్నం జరిగినాయని, ఈ పరీక్షల కు 1594 మంది విద్యార్థులకు 1516 మంది విద్యార్థులు హాజరయ్యారు 78 మంది విద్యార్థులు గైరాజయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలియజేశారు.

జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో వరల్డ్ అబాకస్ డే



అబాకస్‌డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో గల జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో వరల్డ్ అబాకస్ డే ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా చక్కగా విజువలైజేషన్ చేశారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 8న జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లత అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువతరానికి స్పీడ్ క్యాలిక్యులేషన్స్‌లో భాగంగా అబాకస్ ప్రాముఖ్యతను తెలిపారు. కరస్పాండెంట్ ప్రకాష్ మాట్లాడుతూ గత సంవత్సరం జెంటిల్ కిడ్స్ స్కూల్ నుండి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో ఎన్నికైన ఒకటో తరగతి విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


సన్మానిస్తున్న నాగులగోపి

ఒలింపిక్స్ రాష్ట్ర ప్రతినిధిగా ప్యారిస్‌కు వెళ్లిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ని, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిని ప్యారిస్‌లో నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ నాగుల గోపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్యారిస్‌కు వచ్చిన ప్రజాతినిధులను మర్యాద పూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నిజామాబాద్ జిల్లా సెక్రటరీ నాగుల గోపి, నాగుల సాయిరాం కలిసి పూల బొకే అందజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అమెరికా పర్యటనలో సునీల్ కుమార్‌రెడ్డి


సీఎం, అమెరికా ప్రతినిధులతో సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉన్నట్లు ఆయన ముఖ్య అను చరులు ముస్కు మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబులతో పాటు అమెరికా ప్రతినిధులతో కలిశారని తెలిపారు. అమెరికా దేశంలోని వాషింగ్టన్‌లో డీసీ సమావేశంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మండలంలోని బడా భీంగల్ గ్రామంలో హైదర్ బాయ్ ఇటీవల గుండె పోటు తో మరణించారు. వారిది నిరుపేద కుటుంబం, ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో వారి కుటుంబానికి బడా భీంగల్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు.

పరిశుభ్రత పనులను మెరుగుపరచాలి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ గురువారం పురాణిపేట్, పల్లికొండ బాచన్ పల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం పైన గ్రామపంచాయతీ సిబ్బందికి, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివరించారు. పచ్చదనంలో భాగంగా పురాణిపేట్ బాచన్ పల్లి గ్రామాల్లో మొక్కలు నాటారు. స్కూలు, అంగన్వాడి సెంటర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించారు. పురాణిపేట గ్రామంలో డ్రైన్‌లను సందర్శించి బ్లీచింగ్ పౌడర్ క్రమం తప్పకుండా చల్లాలని కార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ జావిద్, ఏపీవో జీ నర్సయ్య, ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి నరేష్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని నాగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా గ్రామస్తులు అధికారులకు సహకరించినందుకు అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం

కంఠేశ్వర్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫీవర్ సర్వే, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా నీటి కుళాయిలు శుభ్రపరుచుకోవాలి 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, అడిషనల్ కమిషనర్ శంకర్ గురువారం తెలిపారు. శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంతః మురళీమోహన్, ఆర్ఓ నరేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నటరాజ్‌గౌడ్, ఆశ వర్కర్స్, ఆర్పీలు, జవాన్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : గ్రామం బాగుంటే, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేక అధికారి స్రవంతి అన్నారు. 'స్వచ్ఛధనం-పచ్చధనం' కార్యక్రమంలో భాగంగా గురువారం 'ఆరోగ్యం-వీధి కుక్కల బెడద' అనే సంరక్షణపై పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్ తెలిపారు. పలు గ్రామాల్లో సాగుతున్న పనులను మండల ప్రత్యేక అధికారి స్రవంతి దగ్గరుండి పర్యవేక్షించారు. మురికివాడల్లో వర్షపునీరు ఒకేచోట నిల్వ ఉన్న ప్రాంతాల్లో గ్రామస్తులు రోగాలకు గురికాకుండా తగు జాగ్రత్తలను చేపట్టారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్, నల్లూర్, వెంచిర్యాల, రెంజర్ల గ్రామాల్లో 'ఆరోగ్యం-విధి కుక్కల బెడద' సంరక్షణపై కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో యం.డి.గౌస్ మోహిమోద్దీన్, మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భీంగల్ రూరల్ : మొక్కలు నాటుతున్న అధికారులు

విద్యార్థుల అభిమానం చూరగొనడం అభినందనీయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పలువురు

విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న ఉపాధ్యాయులు అదృష్టవంతులని పలువురు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మిట్ట పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. బదిలీపై వెళ్ళిన అధ్యాపకులు నిరంజన్, మర్రిపల్లి శ్రీధరాచార్యులు, మర్కంటి గంగామోహన్‌ను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిచ్ పల్లి ఎంపీపీ కంచెట్టి గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న ఉపాధ్యాయులు అదృష్టవంతులని అభినందించారు. ఎక్కడికి వెళ్ళిన అక్కడి విద్యార్థుల, తల్లిదండ్రుల, ప్రజల మనస్సులను, హృదయాలను గెలుచుకోవాలని సూచించారు. ప్రధానోపా ధ్యాయులు సుశీల్ కుమార్ మాట్లాడుతూ.. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా బోధించారని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంచడమే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దిన గంగా మోహన్ కృషి అమోఘమైందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు గణేష్, మాజీ ఎంపీటీసీ బాల గంగాధర్ ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గాంధారి రాజు, ఒడ్డం నర్సయ్య, మాసిపెద్ది రవి, గోపు రాజేశ్వర్, తేలు గంగాధర్, గుండా ప్రదీప్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలో గురువారం ఇంటింటికి ఫీవర్ సర్వేను నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ఇంటి ఇంటికీ వెళ్లి ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఎలాంటి వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తే ఫీవర్ సర్వేను కొనసాగించారు. ఇంట్లో ఎవరికైనా జ్వరాలు వచ్చాయా? అనారోగ్యంతో ఉన్నారా? అని అడిగి తెలుసుకుంటూ వివరాలను నమోదు చేసుకున్నారు. ఇంట్లో ఎవరికైనా జ్వరాలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు.సీజనల్ అంటువ్యాధులు రాకుండా ప్రజలు ఇంటి పరిసరాలలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా పెంచుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు.

ఇందూర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం


క్రీడాకారులతో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇందూర్ ఫుట్‌బాల్ అకాడమీ వారు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందూర్ (నిజామాబాద్) జిల్లా అంటేనే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లని జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సిఫార్సు చేయడం జరిగిందని క్రీడలను ప్రోత్సాహించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఫుట్బాల్ అసోసియేషన్ సంజయ్, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, తదితరులు పాల్గొన్నారు.

నియో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో వరల్డ్ అబాకస్‌డే వేడుకలు



అబాకస్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-నందిపేట్

మండల కేంద్రంలో నియో లిటిల్ ఫ్లవర్ స్కూల్లో వరల్డ్ అబాకస్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో అబాకస్‌ను ఎలా ఉపయోగించాలో దానివల్ల కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, అఖిల, అబాకస్ హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ అబాకస్ దినోత్సవం



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్‌లో గురువారం ప్రపంచ అబాకస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు మాట్లాడుతూ చిన్న పిల్లల మానసిక గణిత నైపుణ్యాలను మెరుగుపరచడంలో పిల్లల ఏకాగ్రతను పెంపొందించడానికి వారి జ్ఞాపకాశక్తిని పెంపొందించడానికి అబాకస్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ మున్సిపల్ కార్యాలయాన్ని సిడిఎంఎ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణమ్మ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. వారు అధికారులతో పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో జరుగుతున్న పనుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో పార్లమెంటులో సంత్ సేవాలల్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఎంపి అరవింద్ విగ్రహానికి బంజారాలు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పార్లమెంట్ సమావేశంలో భాగంగా 12 కోట్ల బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం పార్లమెంట్లో ఏర్పాటు చేయాలని చర్చించారు. ధర్మపురి అరవింద్‌కు బంజారా సోదరులు పాలాభిషేకం చేశారు. గతంలో కూడా పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ నియోజక వర్గంలోని అన్ని తండాలకు రామారావు మహారాజ్ విగ్రహాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, నారాయణ మహారాజ్ ఏలీయా నాయక్ తండా, నగేష్ మహారాజ్ మాణిక్ బండార్ తాండ, మండల కోశాధికారి, శక్తి కేంద్రం ఇంచార్జి దేదావత్ రమేష్ నాయక్, మండల యూవ మోర్చా అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి అశోక్ నాయక్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు లాకావత్ దినేష్, మాజీ జెడ్పిటిసి రామావత్ సరోజ, నాయక్, వినోద్, మహేష్, సురేష్, కళ్యాణ్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జంగం హెల్త్ అసిస్టెంట్ సిద్దిక్, ఆరోగ్య ప్రదాత తేజస్వి, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశ వర్కర్లు అందరివాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, గంగా ప్రసాద్, లలిత, ఇతరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మానాల పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్‌లో గురువారం బాధిత కుటుంబాలను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, మాజీ ప్రభుత్వ న్యాయవాది అవారి రమేష్ వాళ్ళ నానమ్మ అవారి గంగుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారిని, వారి కుటుంబ సభ్యులను మోహన్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికే చెందిన ఆర్టీసీ కండక్టర్ ఎనుగందుల వేణుతండ్రి గంగాధర్ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వేణు, కుటుంబ సభ్యులను మోహన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనారోగ్యాలకు గల కారణాలను మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అదనపు న్యాయవాది సరసం చిన్నారెడ్డి, నాయకులు బద్దం రమేష్ రెడ్డి, అబ్దుల్ రఫీ, కొమ్ముల రవీందర్, బుచ్చి మల్లయ్య, కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, ఎనుగందుల శైలేందర్, ఊట్నూరి ప్రదీప్, కొమ్ముల వెంకట్, చింతకుంట శ్రీనివాస్‌పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో తల్లిపాల వారోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రామేశ్వర్, సూపర్‌వైజర్ జాకీరా, అలాగే రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీ ఫోరమ్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టిన పిల్లలకు ముర్రు పాలు చాలా ముఖ్యమని ప్రతి తల్లి పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలే పట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలను చేయించుకోవాలని, ప్రైవేటు హాస్పిటలకు వెళ్లి అప్పుల పాలు కావద్దని వారు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ మాజీ సీఎం మృతికి వామపక్షాలకు తీరనిలోటు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ జిల్లా కార్యాలయంలో పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. బుద్ధదేవ్ పట్టాచార్య సుమారు 11సంవత్సరాలు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా సేవ చేశారని ఆయన జీవితమంతా త్యాగాల మయమని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, కె.రాజయ్య, రంజిత్, నర్సింగ్ రావు, అమర్, సాయి పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిజామాబాద్ నగర సమితి ఆధ్వర్యంలో నేడు దుకాణ సముదాయాలు తిరిగి కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. సేకరించిన నిధులను పార్టీ రాష్ట్ర సమితి ద్వారా కేరళ ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సిపిఐ బృందం పి.సుధాకర్, వై ఓమయ్య, కె రాజయ్య, పి నర్సింగరావు, బి.రఘురాం, పి.రంజిత్, వంశీ, అమర్, కుశాల్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ కాలేదు

• కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల వరకు వెంటనే రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాలు తీసుకొని సంతకాలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేకరించారు. రుణమాఫీ కానీ రైతులు బీజేపీ పార్టీ ఏర్పాటు చేసిన 8886100097కి ఫోన్‌చేసి వివరాలు చెప్తే వారి సమస్య పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీధర్, అనిల్, మహిపాల్, పోచయ్య, ప్రశాంత్, తిరుపతి, నగేష్, సుమన్, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ లను తెలుగు ఉపాధ్యాయులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ.. మాక్లూర్ పాఠశాల నుంచి బదిలీ అయినప్పటికీ విద్యార్థులతో సుమారు 12 సంవత్సరాల అనుబంధం ఉందని అన్నారు. వారికి ఏదైనా చేయాలనే సంకల్పంతో టై, బెల్ట్‌లు 300 అందజేయడం జరిగిందన్నారు. తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్‌ను సన్మానించారు. అనంతరం గత జులై నెలలో 100 శాతం హాజరైన విద్యార్థులకు పెన్‌లను అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ పద్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ దత్తాద్రి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు నరేందర్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ కోసహైమాద్, వార్డు మెంబర్ లక్ష్మీనారాయణ, నర్సాగౌడ్, దర్గాల సాయిలు, రమేష్, గంగాధర్, అధ్యాపకులకు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలి

• టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థులంతా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మంచిగా నేర్చుకొని కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి అన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులంతా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మంచిగా నేర్చుకొని మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని



మాట్లాడుతున్న టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

అన్నారు.ప్రస్తుత కాంపిటీటివ్ వరల్డ్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్‌కి చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. విద్యార్థులంతా ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవాలన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్‌మెంట్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ అరతి పాల్గొని ఇంగ్లీష్ కమ్యూనికేషన్ పై మాట్లాడారు. అలాగే విద్యార్థులంతా కమ్యూనికేషన్ స్కిల్స్ ఆక్టివిటీస్‌లో చురుగ్గా పాల్గొని స్కిల్స్ నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వామి కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ అనే అంశంపై విద్యార్థులకు సెమినార్ తీసుకున్నారు.ఈ కార్యక్రమానికి ఈవెంట్ మేనేజర్లుగా బి.శివ, సాయి కుమార్, సతీష్, శ్రీకాంత్ వ్యవహరించాగా, ఈవెంట్ మెంటర్ గా బిజినెస్ మేనేజ్‌మెంట్ హెచ్వోడి ప్రొఫెసర్ ఆంజనేయులు వ్యవహరించారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ కైసర్ మహమ్మద్, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్వోడి ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ వాణి, వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఏబి.నగర్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ విద్యార్థులకు లయన్ సూర్యారాజ్ సహకారంతో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అందె వెంకట గిరి, సెక్రెటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కటికె శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ చైర్మన్ చౌటి కిషన్, భూస రత్నాకర్, సభ్యులు తౌటు గంగాధర్, అలవాల వెంకటేశ్వర్లు, కళ్యాణ్ రాజేందర్, ఇడ్లి బోజన్న, ప్రధానోపాధ్యాయులు పి. రాజలక్ష్మి, ఉపాధ్యాయుడు ఎం. గంగాధర్ పాల్గొన్నారు.

శ్రీగిరి క్షేత్రంపై ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్ర శివారులోని శ్రీగిరి క్షేత్రం పై ఉన్న నాగేంద్రని ఆలయం వద్ద నాగుల చవితి పండుగను పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి తెలిపారు. నాగేంద్రుని ఆలయాన్ని, పుట్టను పచ్చని తోరణాలతో అలంకరించి ముస్తాబు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆలయాల్లో పూజలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని కాటేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హనుమాన్ ఆలయంలో పూజలు, హెూమాలు నిర్వహించారు. అలాగే గ్రామంలోని దస్తగీర్ల దర్గాలో ఫతేహాలు ఇచ్చారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు.

వర్ని ఏఎస్ఐగా రామరాజు

నవతెలంగాణ-వర్ని

ఉమ్మడి మండల ఏఎస్ఐగా రామరాజు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన ఏఎస్ఐ రామరాజును సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు కొత్త రుణాలు మంజూరు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో గల సొసైటీలో రైతులకు గురువారం కొత్త రుణాలు మంజూరు చేసినట్లు సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సిద్ధరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగంపల్లి గ్రామ సొసైటీ పరిధిలో మొత్తం 101 రైతులకు కలిపి 59 లక్షల 20వేల రూపాయలు రుణాలు మాఫీ జరిగిందని, కొత్త రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న ఏడుగురు రైతులకు కలిపి రెండు లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు వివరించారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ రమేష్, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

15, 16 వార్డుల పరిశీలన

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని అశోక్‌నగర్ 15, 16వ వార్డులో ఉన్న ప్రభుత్వ బాలికల బిసి హాస్టల్, కాలేజీను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గురువారం సందర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం అలాగే చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వాహణకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నామని ఆమె అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్, వనిత రామ్మోహన్, చాట్ల వంశీ, పాత శివ కృష్ణమూర్తి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి

నవతెలంగాణ-గాంధారి



గోపాల్ మృతదేహం

విద్యుత్ షాక్‌తో యువరైతు మృతిచెందాడు. ఎస్.ఐ ఆంజనేయులు వివరాల ప్రకారం.. మండలంలోని చద్మల్ తండాకు చెందిన మాలోత్ గోపాల్ (30) అనే వ్యక్తి బుధవా రం సాయంత్రం బీర్మల్ తండాకు తన బావ దగ్గరికి వెళ్లి తిరిగి నడుచుకుంటూ చద్మల్ తండాకు వస్తున్నాడు. రాత్రి సమయంలో అనుకోకుండా రోడ్డు నుంచి లోపలికి పొలాల వైపు వెల్లగా దౌల త్ రామ్ వ్యవసాయ పొలంలో కింది పొలాలకు తీసుకువెళ్లే కరెంట్ వైరు కట్టెలకు పైకి కట్టినా.. అప్పటికే పడిన వర్షానికి వైరు కిందకి పడి ఉండటంతో ఆ విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగలడంతో కరెంట్ షాక్ తగిలి మృతిచెందాడు. మృతుని భార్య మాలోత్ షాను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు.

మాదిగలు మేలుకోకపోతే నష్టపోతాం

నవతెలంగాణ-కామారెడ్డి

మాదిగలు మేలుకోకపోతే నష్టపోయే అవకాశం ఉందని ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్టు వెంకట్ రాములు అన్నారు. ఢిల్లీ నుంచి మందకృష్ణ మాదిగ 13న హైదరాబాదుకు రానున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామం నుంచి వాహనాలు సమకూర్చుకొని వేలాదిమందిగల హైదరాబాద్‌కు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి, ఎంఎస్పి జిల్లా నాయకులు పురుషోత్తం, రామారెడ్డి మండలాధ్యక్షులు రాజనర్సయ్య, మాచారెడ్డి మండలాధ్యక్షులు బట్టు రమేష్, రామారెడ్డి మండల ఉపాధ్యక్షులు సాయిలు, శైలేష్, తదితరులు పాల్గొన్నారు.

నివాసముంటున్న పేద ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో నివాసముంటున్న పేద ప్రజలకు విద్యుత్ మీటర్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నివాసముంటున్న కుటుంబాలకు మంచినీరు, మురికి కాలువలు, రోడ్ల నిర్మాణం లేక నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపినట్లు తెలిపారు.

సౌండ్ సిస్టం బాక్సుల వితరణ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 30 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం బాక్సులను గురువారం వితరణ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వేల్పుల విజయ్ 30 వేల రూపాయల విలువగల హౌసా సౌండ్ సిస్టం ఎంప్లిఫైర్ బాక్సులు వితరణం చేసినట్లు తెలిపారు. వ్యాపారవేత్త విజయ్‌కు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, వినోద్, దీపిక, రవీందర్, రవి, మాలతి పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బోధన్

ఎస్సీ ఉపకులాలకు ప్రభుత్వ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ డిమాండ్ చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్రాలు వర్గీకరించుకోవచ్చుననే తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం ప్లాజా హెూటల్లో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు అద్లూరి లక్ష్మీనారాయణ, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల శామ్యూల్, వేముల వీరేశం, కాలే యాదయ్య ప్రొ.జి.మల్లేశం పాల్గొన్నారు. 57ఉపకులాల స్థితిగతులు తెలుసుకునేలా ఈ సమావేశం ఏర్పాటు చేయడం వారందరిని ఆహ్వానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ అన్నారు. గోసంగిలను మాల ఉపకులం నుంచి తొలగించి ఎస్సీ-ఏ గ్రూపులో చేర్చాలని ఎస్సి ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపకులాలలో చాలా కులాలు తమ అస్తిత్వం కోల్పోతున్నాయని గోసంగిలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని దానికి కారణం గతంలో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ మాలలకు ఉపకులంగా గోసంగిలను ఎస్సీ - సీలో చేర్చి అన్యాయం చేసిందని అన్నారు. ఆ కమిషన్ నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించలేదని గోసంగీల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా మాల ఉపకులంగా చేర్చి గోసంగిలకు అన్యాయం చేసిందని అన్నారు. దాంతో మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించిన సమస్యను సీఎం రేవంత రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గోసంగిలను ఎస్సీ-ఏ గ్రూపులో చేర్చి న్యాయం చేయాడానికి కృషిచేస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. ఉపకులాల జనాభాపై అనేక సందేహాలున్నాయని కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. అలాగే ఉపకులాల కోసం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటులో జాప్యం జరుగకుండా చూడాలని దళితబంధు తరహాలో ప్రత్యేక పథకాలు అందించి గోసంగిలను ఉపకులాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహా మాదిగ, ఉపకులాలకు విద్య ఉద్యోగాల్లో వారి జనాభా ప్రకారం సమాన అవకాశాలు వచ్చేలా చూస్తామన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని స్వతంత్రం ఇచ్చింది తప్ప అమలు చేయాలని ఆదేశించలేదన్నారు. సుప్రీంతీర్పు నేపథ్యంలో ఇద్దరు ముగ్గురు లాయర్లు, ప్రజాప్రతినిధులు కుల సంఘాల నాయకులు, ప్రొఫెసర్లతో ఒక కమిటీ వేసుకొని ముందుకుపోవాలని అంతేకాకుండా గతంలో జరిగిన వర్గీకరణ ఇప్పుడున్న తెలంగాణకు వర్తిస్తుందా లేదా అని ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో గోసంగి సంఘం ప్రతినిధులు నిరగొండ బుచ్చన్న, గంధం బుద్ధిరాజు, సంకు పోచయ్య ఈర్నాల లక్ష్మణ్, రాసరి పెంటన్న, పస్తం పరుశురాం, కళ్లెం సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ ఎన్నికలు ముగిసి, నిర్ణీత గడువు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌ను తెరిపించి, ఒక్కో సెగ్మెంట్ వారీగా బ్యాలెట్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

విరాళం అందజేత

నవతెలంగాణ-నందిపేట్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శక్తి రూపిని దుర్గాదేవి మండప నిర్మాణం కోసం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రూ. 51 వేల రూపాయల విరాళాన్ని గురువారం మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జోరుపూర్ రాము, మంతెన శీను, నాగ చిన్నయ్య, మచ్చర్ల సతీష్, రెడ్డి గారి నరేష్, బంధం సన్నీ, సుంకరి సుమన్, సందీప్, చుక్కబట్ల దీపక్, మంతెన చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులపై వేధింపులు ఆపాలి

• అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం

నవతెలంగాణ-భీంగల్

పేద రైతులపై వేధింపులు ఆపాలని అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని మెండోరా గ్రామంలో పేదవారిపై అటవీశాఖ అధికారులు చేస్తున్న వేధింపులను నిలిపివేయాలని గురువారం మెండోరా పేదలతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెండోరాలోని వడ్డెర నిరుపేదలు 70 కుటుంబాలు సర్వే నెంబర్76 లో ప్రభుత్వ భూమిని 35 ఏళ్లుగా చదును చేసి సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరికి ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ఆధారం చేసుకుని చదునుచేసి పంటలు వేసుకుంటే, అటవీశాఖ అధికారులు అడ్డుకుని వేధిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు నిరుపేదలకు సాగు భూములు పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పినట్లుగా తక్షణమే భూమిలేని నిరుపేదలందరికీ సాగు కబ్జాలు చూపించి భూముల అందజేయాలని ఆయన కోరారు. ఎన్నోసార్లు లబ్దిదారులు ఇట్టి భూముల కోసం జిల్లా స్థాయి అధికారులకు వినతులు చేయడంతో పాటు, ఆందోళనలకు పూనుకున్న పట్టించుకోవడం లేదన్నారు. మెండోరా నిరుపేదల సమస్యను ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి పేదలకు భూమి కబ్జాలు చూపించకుంటే పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు రామకృష్ణ, భీంగల్ మండల కార్యాదర్శి రాజేశ్వర్, జిల్లా నాయకులు నడ్పినర్సయ్య, డివిజన్ నాయకులు దామోదర్, బాబన్న, మండల నాయకులు రమేష్, కిశోర్, ఆశిస్, రమేష్, రాజన్న, నర్సయ్య, వెంకటేష్, నర్సిములు, భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని మౌలాలి తాండ గ్రామంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్‌పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించినట్టు గ్రామ కార్యదర్శి రజిత గురువారం పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జ్వరాలు వచ్చిన వారికి మాత్రలు ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్‌కు గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మెమోరాండం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలనీ, సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు గంగారాం, బాల్‌రాజు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

15న వరంగల్‌లో రుణమాఫీ కాని రైతులతో నిరసన

• బిజెపి జిల్లా పదాధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బిజెపి జిల్లా పదాధికారుల సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులు ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 నుండి 15 లక్షలు మంది రైతులకు తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేసిందని అన్నారు. మన నిజామాబాద్ జిల్లాలో దాదాపు 2లక్షల75వేల మంది రైతులు ఉండగా మొదటి విడతలో రూ. లక్షలోపు రుణ మాఫీ కేవలం 46,456 మందికి మాత్రమే జరిగింది. రెండో విడతలో లక్షన్నరలోపు రుణమాఫీ 70,084ఇంకా దాదాపుగా నిజామాబాద్ జిల్లాలో 1,58,460 మందికి రుణమాఫీ చేయకపోవడం సిగ్గు చేటన్నారు. రెంజల్ మండలంలో కెనరా బ్యాంకులో రైతులు రుణం తీసుకుంటే రికార్డులో 2023 సంవత్సరం ఉంది కానీ సాంక్షన్ డేట్ 2017 ఉండడం వలన చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. మండలంలోని చాలామంది రైతులు సొసైటీలో రుణం తీసుకున్నప్పుడు వారు తీసుకున్న రుణాలు అప్డేట్ చేయకపోవడం వల్ల రుణమాఫీ కాలేదని, వారికి కూడా రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ తంపున డిమాండ్ చేశారు. మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో 404 మంది రైతులు ఉంటే కేవలం 75 మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఈ రాష్ట్రంలో కేవలం 25 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 15 వరకు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా ఇంకా రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరించి కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేసిన చోటే రుణమాఫీ కానీ రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈసందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. "హర్ ఘర్ తిరంగ అభియాన్"లో భాగంగా ఆగస్టు 10-11 తేదీల్లో గ్రామాల్లో, మండల కేంద్రాల్లో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి వారి విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈనెల 11-13 తేదీలో ప్రతి మండలం, మున్సిపాలిటీలో, అసెంబ్లీ స్థాయిలలో యువ మోర్చ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించాలని తెలిపారు. ఆగస్టు 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ కార్యకర్త తన ఇంటి పైన జాతీయ జెండాని ఎగురవేసి సెల్ఫీ తీసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. సమావేశంలో బద్దం లింగ రెడ్డి, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, జి.వి నర్సింహా రెడ్డి. కేపీ రెడ్డి, నక్క రాజేశ్వర్, నాగుల పల్లి రాజేశ్వర్, యామాద్రి భాస్కర్, తిరుపతి రెడ్డి, సుధాకర్ చారి, బద్దం కిషన్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేయాలి

• సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్‌లో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు.. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలనిం డిమాండ్ చేశారు. ఆంక్షలు లేకుండా చేయాత పెన్షన్ల కింద 2016 నుండి 4000 రూపాయలకు పెంచి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతాంగ రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇచ్చి పంటల బీమా పథకం అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. సాగుదారులందరికీ రైతు భరోసా అందించి కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ రాష్ట్ర నాయకులు మిద్దె నరేందర్, పిట్ల రామకృష్ణ, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్,జిల్లా నాయకులు సారా సురేష్,గంగాధర్, కే.రాజేశ్వర్, సాయగౌడ్, సాయి రెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, మురళీ, పి.వై.ఎల్. జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు



పిట్లం : ఎంపీ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో టపాసులు పేల్చి ఆనందోత్సవ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. సురేష్ షెట్కార్ స్వరాష్ట్ర సాధనకై తెగించి పోరాడిన తెలంగాణ ఉద్యమ నేత అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతర ప్రజా శ్రామికుడని కొనియాడారు. సంగారెడ్డి నుంచి అకోల వరకు నిర్మించిన ఫోర్‌లైన్స్ జాతీయ రహదారి ప్రధాతయని ప్రశంసించారు. కాగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని రోగులకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు బాలికల, బాలురకు బ్రెడ్ ప్యాకెట్‌లు, ఆపిల్స్, అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఎనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి, మోహన్‌రెడ్డి, సూరత వంతురెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు దాకూరి వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ చింతల సాయిరెడ్డి, చిప్ప శివ, బొడ్డ రాజు, నీళ్ల బోయిన ప్రవీణ్, రవి, మైనార్టీ నాయకులు నజీర్‌సేట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ షెట్కర్ జన్మదిన వేడుకలు..

లింగంపేట్ : జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపింణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజప్ప, ఎల్లమయ్య, డాక్టర్ విట్టల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు ప్రసాద్‌గౌడ్, రవి, రఫిక్, అట్టెం శీను, ఇబ్రహీం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జహీరాబాద్ ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, రమేష్ వట్వల్వార్, రామ్‌పటేల్, బండి గోపి, తైదల్ చిన్నా, తైదల్ రవి, అమూల్, తదితరులు పాల్గొన్నారు.